

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,21 మే 2025

8 పేజీలు

## క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మండల స్టాక్ పాయింట్లు వద్ద ఉన్న సరుకుల స్టాక్ వివరాలను, రిజిస్టరు ప్రకారం నిర్వహిస్తున్నారో? లేదో, అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంలో ఖచ్చితంగా తనిఖీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు.మంగళవారం చాగల్లు మండలం ఉనగట్ల ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ కొవ్వూరు పట్టణ ప్రాంతంలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్ పి ప్రశాంతి, కలెక్టర్ వెంట ఆర్డీవో రాణిసుస్మిత, తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పౌరసేవలు అందించే క్రమంలో క్షేత్ర స్థాయిలో ఆయా వ్యవస్థల పనితీరుపై జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉందన్నారు.

- తరువాయి 2లో..

### నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో

## రాష్ట్ర మహానాడుకు హాజరు కావాలి

**- పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు**

**అన్నవరం,మేజర్‌న్యూస్:**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంమండలం అన్నవరం లో హరిహర కన్వర్షన్ హాల్ నందు నియోజకవర్గ మినీ మహానాడు వరుపుల సత్యప్రభ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి,పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికోసంప్రతి నియోజక వర్గంలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేసేలా కార్యచరణ రూపొందించుకోవాలని మాజీ మంత్రి,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అరాచకాలతో విసుగు చెందిన ప్రజలు టిడిపికి పట్టం కట్టారని, అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజల అవసరాలు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని సూచించారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి, వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు

- తరువాయి 2లో..



## ఈవీఎంల భద్రతకు చర్యలు





**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ఓటింగ్‌మిషన్)భద్రతకు అవసరమైన చర్యలుచేపట్టాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లాకలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్‌శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడు తున్న చర్యలను జిల్లాకలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం,వీవీపాట్స్ భద్రతకుచర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదాము భద్రతను తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లాకలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ పవర్ కట్‌కు సహకరించండి

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల విద్యుత్ డిమాండ్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్తు టవర్లు లైన్లు ఆధునీకరణ వంటి పనుల నిర్వహణ నిమిత్తం జిల్లాలో రామచంద్రపురం డివిజన్, కొత్తపేట డివిజన్లోని ఆత్రేయపురం రావులపాలెం కొత్తపేట మండలాల్లో మినహా మిగిలిన మండలాలలో విద్యుత్ పవర్‌కట్ ముందుగా నిర్దేశించిన గ్రామాలలో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఏపీ ట్రాన్స్కో మరియుఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి విద్యుత్ టవర్లు ఏర్పాటు సందర్భంలో విద్యుత్ పవర్ కట్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 90 టవర్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 60 టవర్లు నిర్మించినట్లు మిగిలిన 30 టవర్లు నిర్మాణానికి సంబంధించి రోజుకురెండు చొప్పున నిర్మించనున్నట్లు తెలిపారు వీటిని నిర్మాణ సంద ర్భంలో విధించే విద్యుత్ అంతరాయ సమయాలను, గ్రామాలను ముందుగా తెలియజేయడం జరుగుతుందని ఆమేరకు వినియోగదారుల సహకరించాలన్నారు. విద్యుత్ అంతరాయాలను ఉదయం 11గంటనుండి 5గంటల మధ్య సమయంలో విధించడం జరుగుతుందన్నారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ మరియు కొత్త పవర్ ట్రాన్ఫార్మర్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్న నేపథ్యంలో ఈవిద్యుత్

- తరువాయి 2లో..

### పరిశ్రమల స్థాపన దిశగా...

## అధికారి యంత్రాంగం ముందడుగు

**అమలాపురం, మేజర్‌న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత విలువ జోడింపు పరిశ్రమల స్థాపన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం వినూత్న ముందడుగు వేసింది. ఈ క్రమంలో జిల్లాలో కోకోనట్ పార్క్ మరియు కామన్ ఫెసిలిటీ సెంటర్ల స్థాపనకు అవసరమైన స్థలాలు, సాంకేతికత, సరఫరా గొలుసు,మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలపై అధ్యయనంచేసేందుకుఅధికారులబృందం ప్రత్యేకం గా ఐదురోజుల అధ్యయన పర్యటనను ప్రారంభించింది. ఈ బృందాన్ని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.ప్రసాద్ నేతృత్వం వహిస్తున్నారు. బృందంలో పీడీ–డీఆర్డిఏ జయచంద్రగాంధీ, జిల్లా ఉద్యానాధికారి బీవీరమణ,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, ఎల్‌డీఎం వర్మ తదితరులు ఉన్నారు.

19వ తేదీన మైసూరులోని కేంద్రీయ ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థనిఅధికారులు సందర్శించారు. సిఎఫ్‌టిఆర్ఐ డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ, ఇతర శాస్త్రవేత్తలతో సమావేశమై కొబ్బరి మరియు అరటి వంటితోటపంటలవిలువజోడింపు ఉత్పత్తులపై పరిశోధనలు,ప్యాకేజింగ్,ఎగుమతులకు అనుకూల మైన ఉత్పత్తుల అభివృద్ధి వంటి అంశాలపై



చర్చించారు. మే20న కేరళలోని కేంద్రీయ తోట పంటల పరిశోధనాసంస్థ(సిపిసిఆర్ఐ), కాసర్గాడ్‌ను సందర్శించిన జిల్లాబృందం, శాస్త్రవేత్తలతో నూతన వంగడాలు, రోగ నిరోధకత కలిగిన కొబ్బరి రకాలు, కోనసీమ వాతావరణానికి అనుకూల వంగడాలపై సమగ్ర చర్చలు జరిపారు.మే 21న బృందం కొచ్చిన్ లోని కొబ్బరి అభివృద్ధి బోర్డు (కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్), కాయరుబోర్డుమరియుటెక్నికల్ ఇనిస్టిట్యూట్ లను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో కొబ్బరి ఫైబర్ ప్రాసెసింగ్, కొబ్బరి నీటిని బ్రాండెడ్ ఉత్పత్తిగా తయారు చేయడం,

- తరువాయి 2లో..

# బొర్రంపాలెంలో మరో మత్స్యకార సంఘం వద్దు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మత్స్యకార సంఘం మరొకటి వద్దంటూ పలువురు ఆందోళన వ్యక్తంచేశారు. టీ.నర్సాపురం మండలం బొర్రంపాలెంలో తమకు తెలియకుండా మరొక మత్స్యకార సంఘం ఏర్పాటు చేయ వద్దంటూ స్థానిక మత్స్యకార సంఘ సభ్యులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో గత 30 ఏళ్లుగా మత్స్యకార సంఘం కొనసాగుతుందని, అయితే పంచాయతీలో ఉన్న 14 మంది వార్డు సభ్యులలో 9 మందికి తెలియకుండా కొందరు వ్యక్తులు తప్పుడు తీర్మానాలు చేసి, మత్స్యకార సంఘాన్ని చీల్చడానికి సన్నాహాలు చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఆ ప్రయత్నాన్ని విరమించాలని వారు డిమాండ్ చేశారు. మరో మత్స్యకార సంఘం ఏర్పాటుకు తీర్మానం ఎలా చేశారంటూ పంచాయతీ కార్యదర్శి పగడం నాగేశ్వరరావును సెల్ ఫోన్ ద్వారా వివరణ అడిగారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ ఆ తీర్మానాన్ని రద్దు చేస్తామనివారికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం అక్కడికి చేరుకున్నఈవోపీఆర్ డి.బి.శ్రీనివాసులుకు మత్స్య సంఘ నాయకులు, సభ్యులు వినతిపత్రంఅందజేశారు. వెంటనేఆతీర్మానాన్ని రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల రమేష్,గుండె చిన్న చిట్టియ్య, రాంబాబు వెంకటేష్,శీను, తదితరులుఉన్నారు

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఎంపీపీ,వైసీపీ నేతలు

**యలమంచిలి,మేజర్‌న్యూస్:** యలమంచిలిఎంపీపీగా వైవి లంకగ్రామానికి చెందిన ఎంపీటీసీఇనుకొండ ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం తాడేపల్లిలో రాష్ట్ర మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ అధినేతను కలిసిన వారిలో పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), వైసిపి నాయకులు య డ్ల తాతాజీఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇనుకొండధనలక్ష్మి రవికుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ కొప్పాడి శ్రీనుబాబు,రావూరి వెంకటరమణబుజ్జి,యలమంచిలి మండల వైసిపి అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు, రాష్ట్ర వైసీపీ నేత చిలువూరు కుమార దత్తాత్రేయ వర్మ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ,సోషల్ మీడియా పాలకొల్లు నియోజకవర్గం కన్వీనర్ కుక్కల బాలచంద్రన్ నిమ్మకాయల రామకృష్ణ తదితరులు ఉన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో రాష్ట్ర మహానాడుకు హాజరు కావాలి

మొదటిపేజి తరువాయి

అర్పించారు. ఈకార్యక్రమంలో జ్యోతిల నవీన్, పర్వత సురేష్, ఎంఎల్సి పి.రాజశేఖర్, ఆనందబాబు, మహాసేనరాజేష్,మెట్ల రమణబాబు, టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షుడు వెన్నాశివ పర్వత సురేష్, రాజాల చిట్టిబాబు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ప్రశాంతంగా ఎ.పి.ఈ.ఎ.పి సెట్ - 2025 రెండో రోజు ఎగ్జామ్స్



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో ఎపిఈఎపి సెట్ –2025 ఆన్లైన్ ఎగ్జామ్స్ రెండో రోజు ప్రశాంతంగా జరిగినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండో రోజు ఉదయం ఆదిత్య యూనివర్సిటీలో 240 గాను 223 హాజరు కాగా 17 మంది హాజరు కాలేదు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 294 గాను 274 హాజరు కాగా 20మందిహాజరు కాలేదు. అలాగే సాయంత్రం ఆదిత్య యూనివర్సిటీలో 240 గాను 231 హాజరు కాగా 09 మంది హాజరు కాలేదు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో 295 గాను 271 హాజరు కాగా 24 మంది హాజరు కాలేదు. ఈ ఎగ్జామ్స్‌కు చీఫ్ సూపరింటెండ్‌గా ఆదిత్య ప్రో. వైస్‌ఛాన్సలర్ డా.ఆదిరెడ్డిరమేష్‌వ్యవహరించగా,ప్రో.ఎంరాజబాబు, ప్రో.టి.శ్రీనివాసు లు, ప్రో.వీర ప్రసాద్ కో.ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కురవడంతో ఆర్.టి.సి. లో వచ్చిన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెయిన్ గేట్ నుంచి పరీక్షా కేంద్రాలకు ఆదిత్య యాజమాన్యం తమ బస్సుల్లో తరలించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ పెద్దాపురం మండలసిఐటియుఆధ్వర్యంలో మంగళ వారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను నిలువునా ముంచే లేబర్ కోడ్‌లను తెచ్చిందని, దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టలలోని కనీస వేతన చట్టం, పనిగంటలచట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కార్మికుల సంక్షేమ చట్టం ఇవన్నీ మారిపోయి, కార్మికుల హక్కులు పూర్తిగా యాజమాన్యం చేతులలోకి పోయే విధంగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే కార్మిక వర్గం పెరుగుతున్న ధరలతో సతమతమవుతు న్నారని, తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, దీనికోసం జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు స్నేహలత,సావిత్రి,రత్నం, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్‌నాయకులుచింతల సత్యనారాయణ, తాడిశెట్టి గంగ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లోవకుమారి, సత్య, మధ్యాహ్న భోజన పథక నాయకులు కరక సుబ్బలక్ష్మీ, గాడి సత్యవతి, సిఐటియు నాయకులు ఎన్.సూరిబాబు, ఎస్.శ్రీనివాస్, కృష్ణ, పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు చేయాలి

మొదటిపేజి తరువాయి

ఆమేరకు చాగల్లు మండలం ఉన్నకట్ల గ్రామంలోనీ మండలస్టాక్ పాయింట్ నిర్వహణ విషయంలో స్టాక్ నిర్వహణా,రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్‌లో ఉన్న స్టాక్ , రిజిస్టర్ ప్రకారం సరిగ్గా ఉందో లేదో క్షుణ్ణంగా పరిశీలన చేసి నివేదిక అందచేయాలని ఆర్డీవో రాణి సుస్మిత ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొవ్వూరు పట్టణంలోని పలు చౌకధరలదుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్,అక్కడ వినియోగ దారులతో మాట్లాడడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును పట్ల, మోటార్ డెలివరీ యూనిట్స్ ద్వారా ఇంటి వద్దనే సరుకుల పంపిణీ పై వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చెయ్యడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తనిఖీ చేసిన స్టాక్ వివరాలు తెలియ చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ, ఐ సి డి ఎస్ ద్వారా ఏం ఎస్ ఎల్ పాయింట్ లో స్టాక్ స్పోర్టెక్స్ రైస్ 19245 సంచులలో 959.328 మెట్రిక్ టన్నులు, ఫోర్టిఫైడ్ రైస్ 14.244 మెట్రిక్ టన్నులు, చక్కెర 58.494 మెట్రిక్ టన్నులు , కందిపప్పు పిడిఎస్ , ఐసిడిఎస్ లు 11.882 మెట్రిక్ టన్నులు , పిడిఎస్ 2.427 మెట్రిక్ టన్నులు పామ్ ఆయిల్ 1049 లీటర్ ప్యాకెట్, 7219 అర లీటర్ ప్యాకెట్ లు స్టాక్ మేరకు సరిపోయినట్లు తెలిపారు. ఆమేరకు కలెక్టర్ కు నివేదిక అందచెయ్యడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డీవో రాణి సుస్మిత, చాగల్లు తహసీల్దార్ అమ్మజీ, కొవ్వూరు తహసిల్దార్ ఎమ్. దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పవర్ కట్‌కు సహకరించండి

మొదటిపేజి తరువాయి

అంతరాయాలను ప్రకటిస్తార న్నారు. స్థానిక విద్యుత్ అవసరాలలో 20 శాతం మేర ఈ యొక్క పనుల నిమిత్తం కోత విధించడం జరుగుతుందన్నారు ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి విద్యుత్ అంతరాయాలు (పవర్ కట్లు) విధించలేదని ఆయన స్పష్టం చేశారు. ఏపీ ట్రాన్స్కో అధికారులు టవర్లు నిర్మాణసందర్భంలో విధించే విద్యుత్ అంత రాయాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ముందుగా తెలియజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రొటేషన్ పద్ధతిలో ఎవరికి పెద్దగా ఇబ్బందులు లేకుండా ఒక సబ్ స్టేషన్లో ఉన్న నాలుగు పీడర్లు ఉంటే రోజుకొక పీడర్ చొప్పున ఒక గంటపాటు విద్యుత్అంతరాయాన్ని విధించడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగానికి ఎటువంటి విద్యుత్తు అంతరాయాలను విధించరాదని 24/7 త్రాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా ఉండాలని ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లును ఆదేశించారు. సరాసరిన కేవలం అమలాపురం డివిజన్లో మాత్రమే24గంటల వ్యవధిలో కేవలం3గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు ఏపీ ట్రాన్స్కో విశాఖపట్నం జోనల్ చీఫ్ ఇంజనీర్ బి.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు లైన్ ఆధునీకరణ వంటి పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయాలను 15 రోజులపాటు విధించడం జరుగుతుందన్నారు. దీనికి విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్సీ ఎస్.రాజబాబు, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, ఇరు విభాగాల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపన దిశగా... అధికారి యంత్రాంగం ముందడుగు

మొదటిపేజి తరువాయి

కాయర్ పరిశ్రమలకు అవసరమైన మిషనరీ వివరాలు సేకరించనున్నారు. మే 22న కొచ్చిన్ చుట్టుపక్కల పరిసరాలలోని పరిశ్రమలను పరిశీలిస్తారు. మే 23న తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ కొబ్బరి పరిశ్రమలను పరిశీలించి, వాటి నిర్వహణ, మార్కెటింగ్ మోడల్స్, రైతులకు లాభదాయకత తదితర అంశాలపై అధ్యయనం చేసి, వాటిని జిల్లా స్థాయిలో ఎలా అనుసరించవచ్చో పలు విశ్లేషణలు చేపట్టనున్నారు. ఈ పూర్తి అధ్యయన పర్యటన అనంతరం బృందం జిల్లాలో వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన నివేదికను జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్‌కు సమర్పించనున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రమాణాలతో కూడిన పారిశ్రామిక మోడల్‌ను అమలు చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు తెలిపారు. ఈ పర్యటనల ద్వారా రాష్ట్రం నుంచే కాకుండా దేశవ్యాప్తంగా ఉత్తమ పరిశ్రమల నమూనాలను పరిశీలించి, కోనసీమ జిల్లాను కొబ్బరి ఉత్పత్తుల కేంద్రంగా అభివృద్ధి చేయడమే జిల్లా యంత్రాంగ లక్ష్యమని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఎగుమతులకు అనువైన పరిశ్రమలు స్థాపించడంతో పాటు 'విలువ ఆధారిత కోనసీమ' లక్ష్యంగా జిల్లాను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో ఇది కీలకమైన దశ అని పేర్కొన్నారు.

# త్వరలో రాచూరి పేర స్మారక పురస్కారాలు- కందాళం



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ మధ్వసభ కమిటీ అధ్యక్షులుగా పుష్కరకాలం సేవలు అందించడమే కాక బహుముఖ ప్రజ్ఞాశాలిగా అందరి చేత కీర్తించబడిన స్వర్గీయ రాచూరి రాఘవేంద్ర స్వామి పేరిట ప్రతి సంవత్సరం స్మారక పురస్కారాలను అందించాలన్న విషయాన్ని సమాఖ్య కార్యదర్శి కందాళం నరసింహారావు ప్రకటించారు. ఆంధ్ర మధ్వ సమాఖ్య మరియు కాకినాడమధ్వసభసంయుక్తంగాఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అయిన తెలిపారు. స్వర్గీయ రాచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా రాఘవేంద్ర స్వామి తైల వర్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన నరసింహారావు ఈ మేరకు గత సంవత్సరం నిర్వహించిన సంతాప సభలో తీర్మానం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. స్మారక సత్కార కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున సుధా పండితులకు గాని, అర్చకులకు గాని, మధ్వ పురోహితులకు గాని ఎంపిక చేసి పైన తెలిపిన విభాగంలో ఒకరికి సన్మానం చేసి స్మారక అవార్డును అందజేస్తామని ఆయన తెలిపారు. విద్యావంతుడిగా, క్రీడాకారునిగా, ఆధ్యాత్మిక చింతనాపరునిగా, సమాజ సేవకునిగా, ఇలా అన్ని రంగాలలోనూ తనదైన ముద్రను వేసుకున్న రాచూరి రాఘవేంద్ర స్వామి కేవలం 58 సంవత్సరాలకే అకాల మరణం చెందడం అందరిని కలిసి వేసిందని నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ తో పాటు అందరి పీఠాధిపతులతో సన్నిహితంగా మెలిగిన అతి కొద్ది మందిలో రాచూరి ఒకరిని ఆయన పేర్కొన్నారు. గురువుల సేవకు అత్యంత ప్రాధాన్యత కల్పించడమే కాక అందరి భక్తులను భాగస్వామ్యం చేయడం ఆయనలోని ఉత్తమ లక్షణానికి నిదర్శనమని నరసింహారావు గుర్తు చేశారు. రాచూరి సోదరులందరూ మధ్వ మత అభివృద్ధికి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల విజయవంతానికి సంయుక్తంగా చేదోడు వాదోడుగా ఉండడం గొప్ప విషయంగా నరసింహారావు ప్రస్తావించారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ చాతుర్మాస్య దీక్ష కార్యక్రమాన్ని కాకినాడ రాజమండ్రి మధ్వ సంఘాలతో కలిసి రాజమండ్రిలో నిర్వహించాలన్న రాచూరి జీవితాశయం అని భవిష్యత్తులో నెరవేరాలన్న ఆశాభావాన్ని నరసింహారావు వ్యక్తం చేశారు. మధ్వసభ కమిటీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పరుశురామ్ నివాళు లర్పిస్తూ రాచూరు వంటి వ్యక్తితో పుష్కరకాలం ప్రయాణం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని, జీవిత కాలంలో అనేక విషయాలు ఆయన నుండి తెలుసుకోవడానికి వీలుకలిగిందని అన్నారు. స్మారక పురస్కార కార్యక్రమ నిర్ణయం హర్షించదగ్గ అంశంగా ప్రస్తావిస్తూ తొలి కార్యక్రమం పవిత్ర గోదావరి తీరం గురువులమూల బృందావనాలు ఉన్న రాజమండ్రి ఉత్తరాది మఠంలో నిర్వహించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోసుధాపండితులు విజయసింహాచార్(రాజమండ్రి), రఘోత్తమాచార్(విజయనగరం),రఘుప్రేమాచార్ (గుంటూర్), సుమంత్ ఆచార్ పాటిల్ (విజయవాడ)తో పాటు కమిటీ ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, కోశాధికారి వేమగుంటి రామ నరసింహారావు, జాగీర్దార్ ప్రేమ్ కుమార్, ఉదయగిరి శేషగిరిరావు, డాక్టర్ సుసర్ల వెంకటరమణ, మధ్వ పురోహితులు యాతగిరి పరశురామాచార్, చిల్లరికి హనుమంత ఆచార్, యాతగిరి మధ్వేష ఆచార్, మైలవరపు శ్రీనివాస ఆచార్, మైలవరపు వెంకటరమణ, మైలవరపు అవినాష్, మైలవరపు రాము, ఆంధ్ర మధ్వ సమాఖ్య కోశాధికారి రాచూరి కళ్యాణ్ చక్రవర్తి, కార్యదర్శి చట్టి హనుమంతరావు, సభ్యులు చిల్లరగా వెంకట అన్నాజీ రావు, యాతగిరి నరసింహారావు(బుజ్జి), రాచూరి రాఘవేంద్రరావు (ద్రాక్షారామం), అధిక సంఖ్యలో మధ్వ గృహస్తులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

# అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం రావులపాలెంకు చెందిన కర్రీ వేంకట రెడ్డి, కమలావతి దంపతులు రూ. 1,01,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మినీ మహానాడు



**-పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ**

**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం నియోజకవర్గ సుదీర్ఘ కాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మినీ మహానాడు నిర్వహించడం జరిగిందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ అన్నారు. స్థానిక మున్సిపల్ కళ్యాణ్ మండపంలో మంగళవారం టిడిపి మినీ మహానాడు నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. పహల్గాం జవాన్ లు మరియు తెలుగుదేశం పార్టీ క్యాడర్ కు సంతాపం తెలియజేసారు. సందర్భంగా అయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు రధసారధి, మంత్రి లోకేష్ కు అభినందనలు తెలియజేస్తూ ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారంపురుషోత్తపట్నంఎత్తిపోతల పథకాన్ని తిరిగి ప్రారంభించినందుకు పిఠాపురం నియోజవర్గ రైతాంగం తరుపున, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీనాయకులు, కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన కేసులనురద్దు,గత టీడీపీ ప్రభుత్వ హాయాంలో గ్రామాలలో గృహ నిర్మాణ సంస్థ ద్వారా అన్ని అనుమతులు పొంది ఇంకా బిల్లులు పడని లబ్దిదారులకు బకాయిల బిల్లులు మొత్తాన్ని చెల్లింపులు, వి రా వు రం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాలలో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన లే-అవుట్ లలో అక్రమాలను గుర్తించి, ఖాళీగా ఉన్న నివేశ స్థలాలను గుర్తించి,అవసరమైతే కొత్తగా భూసేకరణ చేపట్టి, నిరుపేదలకు కేటాయించాలని తీర్మానించారు. వివిధ గ్రామాలు, పట్టణాలలో అనుమతులు పొంది, పనులు ప్రారంభించిన 28 కాపు, బి.సి., ఇతర బి.సి. ఉపకులాలు, ఎస్.సి.మరియు ముస్లిం సామాజిక వర్గాల భవనాలను త్వరితగతిన పూర్తీచేయాలని,మరియు వాటికి కేటాయించిన స్థలాలు పరిరక్షించాలని తీర్మానం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని,వివిధ సంక్షేమ పథకాలలో నియోజకవర్గంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులకు కేవలం 33 శాతం మాత్రమే కేటాయిస్తున్నారని, వీటిని మిగిలిన నియోజకవర్గాల మాదిరి 50 శాతంగా సవరించి మిగిలిన శాతాన్ని ప్రభుత్వం నుంచి నేరుగా కేటాయించి కార్యకర్తలను ఆదుకోవాలన్నారు. వీటితో పాటు మండలాలు, టౌన్ లువారిగాపలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తీ చేయాలనీ తీర్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, వైస్ చైర్మన్ అల్లుమల్లు విజయ్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు మరియు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.గణేష్ కుమార్, కిర్లంపూడి మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట నవీన్, వాసిరెడ్డి యేసుదాసు మరియు పిఠాపురం నియోజకవర్గ అన్ని మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మరియు సమన్వయ కమిటి సభ్యులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ సాయం




**కాకినాడ, మేజర్ న్యూస్** : వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ ట్రస్ట్ సహాయపడుతుంది. అందులో భాగంగా మంగళవారం డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ బుల్ ట్రస్ట్ కార్యాలయంలో సుమారు ఒక లక్ష 25 వేల రూపాయలు విలువ చేసే సహాయాన్ని అందించారు. ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి ల్యాప్ టాప్, డిగ్రీ చదువుతున్న నలుగురు విద్యార్థులకు స్కాలర్, మధు మేహ వ్యాధితో బాధపడుతున్న ఐదేళ్ల బాబుకు 3 నెలలకు సరిపడ మందులు, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక మహిళకు 3 నెలలకు సరిపడ్డ మందులు మొత్తం అన్ని కలిపి ఆ ఏడుగురుకి లక్ష ఇరవై ఐదువేలు రూపాయలు విలువ చేసే సేవా కార్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆడిటర్, రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థి తాళ్లూరి శ్రీనువాసు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య లకు సంబంధించిన సేవా కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయని, బాగా చదువుతున్న విద్యార్థులను వీలైనంత వరకు ట్రస్ట్ ద్వారా తమ పూర్వ విద్యార్థుల సహకారంతో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్.కళ్యాణి, ఎ.సరళ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రెండు కిడ్నీలు పాడైపోయి ఇంట్లోనే ఉంటున్న వ్యక్తికి అమ్మ సీతమ్మ సేవా సంస్థ తరుపున 5000 ఆర్థిక సహాయం అందించినట్లు నిర్వాహకులు సానబోయిన బాలాజీ, కుడుపూడి సతీష్ తెలిపారు. మండల పరిధిలోని రావులపాడు గ్రామానికి చెందిన పిచ్చెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తి రెండు కిడ్నీలు పాడై ఇంట్లోనే ఉంటూ ఆర్థిక సమస్యలతో తీవ్ర మనోవేదనకు రావడంతో విషయం తెలుసుకున్న మేము తమ వంతు 5000 ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశంతో మంగళవారం నగదు తీసుకొచ్చి అందించమని వారు పేర్కొన్నారు. వారు సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన, కళాజాత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం వైజ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి / ఎయిడ్స్ మంగళవారం స్థానిక దర్గాసెంటర్ లో అవగాహన కార్యక్రమం, కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి / ఎయిడ్స్ క్లస్టర్ సూచనల మేరకు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాస్, వైజ్ అధ్యక్షులు బి.మల్లేశ్వరి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.జయ, ప్రోగ్రామ్ మేనేజర్ ఎల్.శైలజ, వైజ్ ఆర్గనైజేషన్ స్టాఫ్ వి.జార్జ్ ముల్లర్, ఎం. & ఇఎ, ఎఎన్ఎం, ఓ.ఆర్.డబ్ల్యూఎస్, పీర్ ఎడ్యుకేటర్స్, సిహెచ్ సి సిబ్బంది, సుగంధి, ఎస్.ఎస్.కె.రోషీ, ఐసిటిసి ఎల్ టి శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజుకు చేరిన ఆదివాసీల నిరాహార దీక్షలు



### – మద్దతు ప్రకటించిన ఆదివాసీ కొండదొరల సంఘం

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆదివాసీ జేఏసీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆదివాసీ కొండ దొరల సంఘం మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా 6వ రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమాన్ని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ పూలమాలల వేసి ప్రారంభించారు.

ఆదివాసీలు రిలే నిరాహార దీక్షలు సందర్భంగా ఆదివాసీ కొండ దొరల సంఘం అధ్యక్షులు దూసరి హరిబాబు మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసీ టీచర్స్ పోస్టులు మినహాయించి 100 శాతం స్థానిక ఆదివాసీ పట్టభద్రులతో భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, తక్షణమే ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టిఏసి) ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, జీవో నెంబర్ 3కు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 29 ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఐటిడిఏ ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని, మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీలే ఏజెన్సీ ప్రాంతంలో భూమి హక్కుదారులు అని, భారతదేశానికి ఆదివాసీలే తొలి స్వాతంత్ర్య సమరయోధులన్నారు. వారి పోరాటాలు, ప్రాణ త్యాగాలు ఫలితంగా నేడు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పేరా –4 ప్రకారం (టిఏసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించుకోవచ్చునన్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ శాసన సభ్యులందరు ఆదివాసీ నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం కోసం తీర్మానం చేసి గవర్నరుకు పంపాలని, అక్కడ నుండి రాష్ట్రపతి ఆమోదం కోసం తక్షణమే పంపించే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పొడియం పందు దొర, చవలం శుభకృష్ణ దొర, పండా పవన్ కుమార్ దొర, మడకం వరప్రసాద్ దొర, ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, కారం రామన్న దొర, కారం చిన్ని కృష్ణ, బొరగ పొట్టిదొర, బలిజ చిన్నారెడ్డి, కత్తుల రత్న కుమారి, కుంజం అగ్గిదొర, పరదా వెంకన్నదొర, మడకం లచ్చన్న దొర, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, సోళ్ళ రామిరెడ్డి, సిరుగుడు జగ్గారావు, పచ్చుకూరి అర్జునుడు, పచ్చుకూరి సాయి, టెంకి శ్రీను, శత్రుచర్ల జగన్, దూసరి ప్రసాద్, మన్నేపల్లి కనకారావు, మూలపర్తి ఈశ్వర్, కొట్టుం బన్ను, మేక సత్తిబాబు, దూసరి రమేష్, ఎస్.రవి, ఆయిల్ రాజు, శారపు నాగేశ్వరరావు, అందాల రత్నారెడ్డి, కారం చిన్నికృష్ణ, మహిళలు పచ్చుకూరి కృష్ణవేణి, మన్నేపల్లి సత్య, కుచల వెంకటలక్ష్మి, యలగాడ సూర్యకాంతం, ఈరేటి పోచమ్మ, సాపిరెడ్డి జ్యోతి పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏఈఆర్వో సమావేశం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : మంగళవారం పెద్దాపురం నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏఈఆర్వో మరియు పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు ధరఖాస్తులు అబ్జెక్షన్స్, పెండింగ్‌లు, ఏడు రోజులలోగా పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే బిఎల్ఓ రిజిష్టర్ మెయింటైన్, ఫిజికల్ క్లైమ్‌లు అప్రూవల్, పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్, అత్యధిక ఓటర్లు కలిగిన బూత్‌ల ఏర్పాటుతో పాటు రెండు కిలోమీటర్లు దూరం గల పోలింగ్ బూత్‌లపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, క్రాంతికుమార్, డిప్యూటీ తహశీల్దార్ పద్మజరెడ్డి, పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టెక్నికల్ హబ్ స్థాపనపై కలెక్టర్ సమీక్ష




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు దోహదం చేసే టీ హబ్ ను రాజమండ్రి గ్రామీణ పరిధిలోని జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియచేశారు. మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం గ్రామీణ మండలం బొమ్మూరులో గల నైపుణ్యాభివృద్ధి కేంద్రం కార్యాలయం, ఆవరణ ను అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయ భవనం పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ భవిష్యత్తులో జిల్లా యువతకు మరింత ఉపాధి, ఆవిష్కరణ అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాంగణంలో ప్రాథమిక శిక్షణ తరగతులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌తోఆధునిక సంస్థ స్థాపన సాధ్యాసాధ్యాలపై పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కి కేటాయించిన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. స్థలలభ్యత, సద్వినియోగం, భవిష్యత్తు అవసరాలకు అనుకూలతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ యువతకు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్, టెక్నాలజీ రంగాల్లో మార్గదర్శకంగా నిలిచేలా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని ఆమె సూచించారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంటు తో భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు చక్కటి ప్రణాళిక తయారు చేయాలని అసిస్టెంట్ ఇంజినీర్ ఆదేశించారు. కేంద్ర నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుత భవనంలో నైపుణ్య శిక్షణలు త్వరితగతిన ప్రారంభించాలని నైపుణ్యాధికారిని ఆదేశించారు. యువతలో నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహం అందించాలని, తద్వారా ఆత్మవిశ్వాసం పెరిగి,స్వయంఉపాధిపొందుతారనే అభిప్రాయాన్ని కలెక్టర్ వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఏ.డి– ల్యాండ్ సర్వేయర్ బి. లక్ష్మీ నారాయణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి. వి.డి.జి. మురళి , సహాయ ఇంజనీర్ శంకర్ , గ్రామీణ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాతంగిలో చైల్డ్ మ్యారేజిస్, చట్ట వ్యతిరేక కార్య కలాపాలుపై పోలీసులు అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని వాతంగి గ్రామంలో మంగళవారం పోలీసులు గ్రామస్తులకు బాల్య వివాహాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఐడి యారక్కు అమ్మినా కాసిన,గంజాయి ట్రాన్స్పోర్ట్ చేసిన, పండించిన అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై చిన్న బాబు అన్నారు. బాల్యవివాహాలవల్లవచ్చేఅనర్థాలు వివరించారు. అనుమతులు లేకుండా కరెంట్ వైర్లు ఎక్కడ పడితే అక్కడ కనెక్ట్ చేయరాదని అలానే శక్తి యాప్ వాడటం వల్ల ప్రయోజనాలు, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# ఏకలవ్యం మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : రాజవొమ్మంగి ఏకలవ్య మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రుక్మాండయ్య తెలిపారు. ఎంపీసీ, బైపిసి, హెచ్ ఈ సి, హెచ్ ఈ పి గ్రూపులు కు దరఖాస్తు చేసుకోవాలని కో బిఎడ్యుకేషన్ విధానంలోసీబీఎస్ఈ సిలబస్ ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధనచేయడం జరుగుతున్నారు. ఏకలవ్య లో మిగిలిన 30 సీట్లను విద్యార్థి 10వ తరగతి లో తెచ్చుకున్న మెరిట్ మార్కులు ఆధారంగా బర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# పెదమల్లాపురమును ట్రైబల్ మండలంలో చేర్చాలి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్** : ప్రత్తిపాడు నియోజకవర్గంలో గల పెదమల్లాపురమును ప్రత్యేక ట్రైబల్ మండలంగా ప్రకటించేందుకు కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ భాజపా నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాష్ట్ర ఎస్టీ సెల్ కమీషన్ కమిటీ చైర్మన్ సోళ్ల బుజ్జిరెడ్డిని భారతీయజనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ గారు,కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు , కాకినాడ జిల్లా జెనరల్ సెక్రెటరీ ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి మట్టా మంగ రాజు, జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ కామినేని జయశ్రీ , రాంపచోడవరం బీజేపీ కన్వీనర్ ఈకబొల్లి కొండల దొర రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు గోకవరం రెడ్డి తదితరులు రంపచోడవరం ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయనతో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గలో అత్యధిక గిరిజనులు గల పెదమల్లాపురంను ప్రత్యేక ట్రైబుల్ మండలంగా ప్రకటించమని ప్రత్తిపాడు నియోజకవర్గ ట్రైబుల్స్ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ కించి జోగిరాజు, ప్రత్తిపాడు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు, దొంతంసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'దేశం' ప్రభుత్వ హయాంఘలోనే 'గిరిజనాభివృద్ధి'





**– మినీ మహానాడులో ఎమ్మెల్యే శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరిగాయని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో (రంపచోడవరం) మినీ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో రంపచోడవరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్, పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి వెళ్లి, మహానాడు వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మఠం విజయభాస్కర్ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని, రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజానీకానికి ఎమ్మెల్యేగా తాను, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. రంపచోడవరంలో తెలుగుదేశం పార్టీ పసుపు పండగ (మినీ మహానాడు)కు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కాలంలోనే గిరిజనాభివృద్ధి జరిగిందన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాతే పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని తీసుకువచ్చి పేద ప్రజల ఆకలి తీర్చారని పేర్కొన్నారు. పేదలు బాగుండాలని కూడు, గూడు, గుడ్డ ఉండాలని మంచి లక్ష్యంతో పార్టీని స్థాపించి, అతి తక్కువ కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి నేటికీ తిరుగులేని పార్టీగా నిలిపిన అన్న నందమూరి తారకరామారావు ఎప్పటికీ శిరస్మరణీయులేనని అన్నారు. అదే తెలుగుదేశం పార్టీ నేటికీ తిరుగులేని పార్టీగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారన్నారు. గిరిజన ప్రాంత ప్రజలు విద్యావంతులు కావాలన్నా ఉద్దేశంతో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే గురుకులాల విద్యాలయాలు స్థాపించిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. గిరిజనులు పూరి గుడిసెల్లో ఉంటున్నారని గ్రహించి పక్క గృహాలను మంజూరు చేశారన్నారు. అదేవిధంగా మినీ మహానాడులో రంపచోడవరం పాడేరు జిల్లాలో ఉండటం వల్ల 300 కిలోమీటర్ల పైగా ప్రయాణించాల్సి వస్తుందని, అందుకు రంపచోడవరాన్నే జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా పోలవరం నిర్వాసితుల సమస్యలు పునరావాస, ప్యాకేజీ మంజూరు చేయాలని తీర్మానం చేశామని తెలిపారు. ఇలా నియోజకవర్గంలోని ముఖ్యమైన అంశాలపై తీర్మానం చేసి రాష్ట్ర మహానాడుకు నివేదిస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో చంద్రబాబుకు, లోకేష్ కు, ఎమ్మెల్యేగా తనకు మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని శిరీష దేవి కోరారు. జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, పార్టీ నియోజకవర్గం పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ చేసిన కృషి తెలుగు ప్రజలెవరూ మర్చిపోరన్నారు. తెలుగుదేశం పార్టీకి పునాదులు కార్యకర్తలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహానాడుకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, వి.ఆర్.పురం జడ్పిటిసి వి.రంగారెడ్డి, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, శివాజీ, జమాల్ ఖాన్, తెలుగుదేశం పార్టీ 11 మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జర్తా వెంకటరమణ రెడ్డి, పల్లాల రమణారెడ్డి, పాము అర్జున్, కారం సురేష్ బాబు దొర, మర్రి చెట్ల వెంకటేశ్వరరావు, గురుకు శేషు కుమార్, బరపాటి ప్రకాష్, పుట్టి రమేష్, ఇళ్ల చిన్నారెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, దంతులూరి శివరామచంద్ర రాజు, కరకా వెంకటరమణ, గణజాల తాతారావు, ఎం కేశవ్, ఏ సత్తిబాబు, అడబాల బాపిరాజు, సత్యనారాయణ, కనిగిరి రాంబాబు, తైలం గంగాధర్, మధుసూదన్ రావు, ఏం బాబురావు, గురునాథరెడ్డి, షేక్ సుభాని, బిసెట్టి అప్పాజీ, పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, ఎడవల్లి భాస్కరరావు, జి.ప్రసాద్, ముప్వ శ్రీనివాస్ రావు, వల్లభనేని చందు, బొర్రా నరేష్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెరుగైన పౌర సేవలు అందించాలి

**–రేషన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో జెసి సమావేశం**





**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్** : పౌర సేవలు అందించే క్రమంలో ఫిర్యాదులు లేకుండా మెరుగ్గా పౌర సేవలు అందించాలని, ప్రజా పంపిణి వ్యవస్థ , గ్యాస్ సిలిండర్ డెలివరీ విధానంలో ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణాల, గ్యాస్ ఏజెన్సీస్ డీలర్లు, సిలిండర్ డెలివరీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, పౌర సేవలు అందించే క్రమంలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, ప్రజలకు సంతృప్తి స్థాయి లో ఆయా సేవలు అందించే క్రమంలో పనితీరుని పర్యవేక్షణ చెయ్యడం జరుగుతోందన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ చేసే సమయంలో వినియోగదారులకు ఇబ్బందులూ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి అదనపు వసూళ్లు చెయ్యరదన్నారు. ఎమ్ యూ డి వాహనం ద్వారా ఇంటి దగ్గర సరుకుల పంపిణీ చేసే సమయంలో ముందస్తుగా సమాచారం అందించాలని కోరారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కింద ప్రభుత్వం అర్హత కలిగిన లబ్దిదారులకు సిలిండర్లు ఏడాదికి మూడు సిలిండర్లు అందచెయ్యడం జరుగుతుందని జేసి చిన్న రాముడు పేర్కొన్నారు. అదే విధంగా సాధారణంగా ఇంటి వద్దనే సిలిండర్లు అందచేసే ప్రక్రియలో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసి తెలియ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి నిబంధనలు పాటించాలని కోరారు. ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీ విధానంలో అక్కడక్కడ కొన్ని ఫిర్యాదులు వస్తున్న విషయం ఈ సందర్భంగా జెసి తెలియ చేశారు. పౌర సేవలు పై ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులకు కూడా అటువంటి ఫిర్యాదులు వస్తున్న డేటా ఇవ్వడం జరిగిందని, క్షేత్ర స్థాయిలో తనిఖీలు సందర్భంగా ఆయా ఫిర్యాదుదారులతో నేరుగా కలిసి వివరాలు తెలుసుకోవడం తప్పనిసరి అని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎమ్ వి సాయి ప్రసాద్, ఏ వో శ్రీనివాస్ , రేషన్ షాప్, చౌక ధరల దుకాణాల డీలర్లు, గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్, రెవెన్యూ, పౌర సరఫరాల సిబ్బంది పాల్గొన్నారు.

# బాలిక మిస్సింగ్‌పై కేసు నమోదు

**–ఆచూకీ తెలిసినవారు పెరవలి పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి**

**–ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు**



**పెరవలి,మేజర్న్యూస్** : ఈ ఫోటోలో కనిపించే బాలికపేరుకర్రి వెంకటరమణ, తండ్రి గోవిందు, వయస్సు 15 సంవత్సరాలు,తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామ నివాసి, ఈ బాలిక 8వ తరగతి వరకు చదువు చదివి తర్వాత సంవత్సరము నుంచి ఇంట్లోఉంటున్నది. గత రాత్రి అనగా మే 19వ తేదీ సోమవారం నాడు రాత్రి 10.00 గంటల సమయం లో కాలకృత్యాలు నిమిత్తం బయటికి వెళ్ళి మరల తిరిగి రాలేదు,అని ఈరోజు పెరవలి పోలీస్ వారికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసామని.కావున పై ఫోటో లో బాలిక ను ఎక్కడ అయిన చూసినట్లు ఐతే వెంటనే పెరవలి పోలీస్ వారికి ఈ దిగువ సెల్ నంబర్లకు తెలియజేయమని పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో కోరారు. సెల్ : 944079662, 9154875611

# డిజిటల్ అసిస్టెంట్స్‌కు పంచాయతీ సెక్రెటరీగా పదోన్నతి



**అనపర్తి,మేజర్న్యూస్** : అనపర్తి మండలంలో వివిధ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురికి పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 5 గా పదోన్నత లభించింది. ఈ మేరకు మంగళవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డిపిఓ పదోన్నతి ఉత్తర్వులు జారీ చేశారు. దొరశ్రీనివాస్ ఊలపల్లి 2, కర్రి రాజగోపాల్ రెడ్డి తాపేశ్వరం 2, కర్రి అరవింద్ రెడ్డి కొంకుదురు2,కేశనకుర్తి రాజు బిక్కవోలు 4, నల్లమిల్లి కోటిరెడ్డి అనపర్తి3సచివాలయాలకు పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 5గా పదోన్నతి పొందారు.పదోన్నతి పొందారు.పదోన్నతి పొందిన కార్యదర్శుల బృందంఅనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డిని, మండల అభివృద్ధి అధికారి మండ రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పదోన్నతి పొందిన కార్యదర్శిలను ఎమ్మెల్యే అభినందించారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జడ్జి 'బుల్లెమ్మ'




**పెద్దాపురం,మేజర్న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగురాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని మంగళవారం పెద్దాపురం జడ్జి జి.బుల్లెమ్మ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనంకల్పించి,వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, శివ తదితరులు ఉన్నారు.

# మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు జిల్లాలో యోగాపై ప్రత్యేక కార్యక్రమాలు



## - యోగా ఆంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహణ- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అందరికీ యోగా పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు గ్రామ స్థాయి వరకు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారంకాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ శాఖల అధికారులు,యోగా అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో యోగా ఆంధ్ర-2025 కార్యక్రమం నిర్వహించనున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే కార్యక్రమాలకు నోడల్ అధికారిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహక అధికారి, మున్సిపాలిటిలలో జరిగే కార్యక్రమాలకు కాకినాడ కమిషనర్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అవసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ నెల రోజుల పాటు జరిగే యోగాఆంధ్ర 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈసందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, పాడా పీడీ ఎ.చైత్ర వర్షిణి, డీపీవో వి.రవికుమార్, డీఎస్డీవో బి.శ్రీనివాసకుమార్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్..డీఎల్పీ రమేష్‌బాబు,అన్నవరంఈవో వి.సుబ్బారావు,ఆయుష్ వైద్యఅధికారి డా.ఎంఎస్. ఆలీ, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వంతెన నిర్మాణం పూర్తి చేయండి

## - అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా కేంద్రంలో వాహనాల రాకపోకల రద్దీ ని నియంత్రించేందుకు యుద్ధ ప్రాతిపదికన నడిపూడి లాకు వద్ద ఈదరపల్లి వద్ద నూతన వంతెనల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ రహదారులు భవనాల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిధిలోని నడిపూడి లాకు వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల నిర్వహణ తీరుతెన్నులను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ నిర్దేశిత నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. నిర్మాణ పనులలో ఎటువంటి జాప్యాలకు తావివ్వరాదని ఆయన స్పష్టం చేశారు. నిర్ణీత కాలవ్య వధిలో నిర్మాణ పనులను పూర్తి చేస్తూ ఈ యొక్క వసతులను జిల్లా వాసులకు అందుబాటులోకి తీసుకొని వస్తూ ట్రాఫిక్ రద్దీని



నియంత్రించాలని ఇంజనీర్లను సూచించారు. ఈకార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.రాము, డివిజనల్ ఇంజనీర్ వర్మ, జూనియర్ ఇంజనీర్ రమేష్, స్థానిక తహసిల్దార్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు ప్రశాంతంగా ముగిసిన ఏపి ఈఏపిసెట్-2025

AP EAPCET 2025_20th May Attendance Summary

| District | 20th May S1 Allotted | 20th May S1 Present | 20th May S2 Allotted | 20th May S2 Present | 20th May Total Alloted | 20th May Total Present | 20th May Total % |
|---|---|---|---|---|---|---|---|
| ANAKAPALLE | 95 | 92 | 97 | 94 | 192 | 186 | 96.88 |
| ANANTAPUR | 1418 | 1314 | 1421 | 1315 | 2839 | 2629 | 92.60 |
| ANNAMAYYA | 625 | 593 | 628 | 604 | 1253 | 1197 | 95.53 |
| BAPATLA | 276 | 254 | 276 | 263 | 552 | 517 | 93.66 |
| CHITTOOR | 435 | 391 | 437 | 396 | 872 | 787 | 90.25 |
| EAST GODAVARI | 638 | 574 | 647 | 609 | 1285 | 1183 | 92.06 |
| ELURU | 501 | 471 | 498 | 478 | 999 | 949 | 94.99 |
| GUNTUR | 1038 | 952 | 1027 | 960 | 2065 | 1912 | 92.59 |
| Hyderabad | 399 | 261 | 280 | 183 | 679 | 444 | 65.39 |
| KAKINADA | 918 | 856 | 920 | 862 | 1838 | 1718 | 93.47 |
| KONASEEMA | 400 | 373 | 398 | 378 | 798 | 751 | 94.11 |
| KRISHNA | 284 | 260 | 292 | 276 | 576 | 536 | 93.06 |
| KURNOOL | 1582 | 1480 | 1596 | 1492 | 3178 | 2972 | 93.52 |
| NANDYAL | 713 | 663 | 712 | 674 | 1425 | 1337 | 93.82 |
| NTR | 1700 | 1543 | 1702 | 1564 | 3402 | 3107 | 91.33 |
| PALNADU | 483 | 448 | 483 | 456 | 966 | 904 | 93.58 |
| PRAKASAM | 844 | 774 | 851 | 811 | 1695 | 1585 | 93.51 |
| SRI POTTI SRIRAI | 562 | 525 | 703 | 646 | 1265 | 1171 | 92.57 |
| SRI SATHYA SAI | 102 | 99 | 103 | 99 | 205 | 198 | 96.59 |
| SRIKAKULAM | 967 | 888 | 961 | 881 | 1928 | 1769 | 91.75 |
| TIRUPATI | 1234 | 1140 | 1241 | 1165 | 2475 | 2305 | 93.13 |
| VISAKHAPATNAM | 2285 | 2090 | 2288 | 2099 | 4573 | 4189 | 91.60 |
| VIZIANAGARAM | 1078 | 1004 | 1065 | 991 | 2143 | 1995 | 93.09 |
| WEST GODAVARI | 1005 | 930 | 1006 | 932 | 2011 | 1862 | 92.59 |
| YSR | 858 | 802 | 847 | 800 | 1705 | 1602 | 93.96 |
| Grand Total | 20440 | 18777 | 20479 | 19028 | 40919 | 37805 | 92.39 |

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష రెండవ రోజు మే 20వ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్.కె.ప్రసాద్ గారు తెలిపారు.అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి రెండవ రోజు మంగళవారం ఉదయం 20440 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 18777 మంది పరీక్షకు హాజరయ్యారని, 1663మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 91.86శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మంగళవారం మధ్యాహ్నం 20479 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19028 మంది పరీక్షకు హాజరయ్యారని, 1451మంది గైర్హాజరు కాగా మొత్తం 92.91శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 40919మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 37805మంది పరీక్షకు హాజరయ్యారని, 3114మంది గైర్హాజరు కాగా 92.39శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.అలాగే కాకినాడ జిల్లాలో అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి రెండవ రోజు మంగళవారం ఉదయం 918మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 856మంది పరీక్షకు హాజరయ్యారని, 62మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 93.24శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మంగళవారం మధ్యాహ్నం 920మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 862మంది పరీక్షకు హాజరయ్యారని, 58మంది గైర్హాజరు కాగా మొత్తం 93.70శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1838మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1718మంది పరీక్షకు హాజరయ్యారని, 120మంది గైర్హాజరు కాగా 93.47శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

## ఎస్.రవితేజకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.రవితేజ సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ ఆఫ్ లో-కాస్ట్ హై ఎఫిషియన్సీ మల్టీ లెవెల్ కన్వర్టర్ టోపోలజీస్ ఫర్ హై పవర్ అప్లికేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. ఎస్.రవితేజ తనసిద్ధాంత వ్యాసాన్ని నరసారావుపేటలోని జెఎన్‌టియుకె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్) ఈఈఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. వై.శ్రీనివాస కిషోర్‌బాబు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## కష్టంలో ఉన్న కుటుంబానికి "సత్యం వాసంశెట్టి" ఫౌండేషన్ రూ.10 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్:** కష్టంలో ఉన్న ఒక కుటుంబానికి "సత్యం వాసంశెట్టిఫౌండేషన్"అండగా నిలిచింది. రామచంద్రపురం పట్టణంలోని తొమ్మిదో వార్డు జల్లిపేటలో నివాసం ఉంటున్న యళ్ళశ్రీదేవి (45) ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన సంగతి తెలిసిందే. ఆమె మరణంతో తీవ్ర శోకంలో ఉన్న ఆ కుటుంబానికి ఓదార్పు అందించి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సహాయం స్థానిక తొమ్మిదవ వార్డు కూటమి నాయకులచే మంగళవారం ఆ కుటుంబానికి అందించారు. రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం స్థానిక కూటమి నాయకుల చేతులు మీదుగా ఆ కుటుంబానికి సహాయం చేయడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కష్టకాలంలో ఉన్న తమ పట్ల ఓదార్పు, మనో ధైర్యం, సానుభూతి చూపించటంతో పాటు, ఆర్థిక సహాయం అందించిన "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" కు యళ్ల శ్రీదేవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న కుటుంబాల పట్ల మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిత్యం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బోటు బోల్తా...ఒకరు గల్లంతు - ఇద్దరు సురక్షితం





**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ఉప్పాడ సముద్ర తీరంలో బోటు బోల్తా పడడంతో యువకుడు గల్లంతైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఉప్పాడ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు నాటు పడవపై సముద్ర మధ్యలో ఉన్న హోప్ ఐలాండ్‌కు వెళ్లెందుకు మార్గం మధ్యలో సముద్రపు అలలు ఉవ్వెత్తిన ఎగిసిపడడంతో బోటు బోల్తా పడటం జరిగింది అని స్థానికులు తెలిపారు. ముగ్గురు యువకులు సముద్ర తీరంలో పడగా ఇద్దరు యువకులు ఈదుకుంటూ సురక్షితంగా హోప్ ఐలాండ్ చేరుకున్నారు. మరో యువకుడు శ్యామ్ (20) ఈత రాకపోవడంతో సముద్రంలో గల్లంతయ్యాడని స్థానికులు తెలిపారు. గల్లంతైన యువకుడి కోసం తోటి మత్స్యకారులు, సంబంధిత అధికారులు బోట్లలో వెతుకుతున్నట్లు తెలిపారు.

### రైతులకు సజావుగా నీరు అందడానికి..

# క్లోజర్ పనులను వేగవంతం చేయండి



**– డ్రైనేజీ బాగా ఇంజనీర్లతో కలెక్టర్ సమావేశం**

**అమలాపురం, మేజర్‌న్యూస్ :** వేసవి కాలువలు మూసివేత సమయంలో వివిధ గ్రాంట్ల కింద మంజూరైన క్లోజర్ పనులను వేగవంతం చేసి ఋుతు పవనాలు వచ్చే లోపల పూర్తి చేస్తూ ఖరీఫ్ సీజన్లో రైతులకు సజావుగా సాగునీరు, మురుగు నీరుపారేలా చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జలవనరులు డ్రైనేజీ విభాగపు ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జలవనరులు డ్రైనేజీ విభాగ ఇంజనీర్లతో సంయుక్తంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి ప్రస్తుతం పురోగతిలో ఉన్న పనులు వివిధ గ్రాంట్ల కింద మంజూరైన పనుల స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల వనరుల శాఖ మరియు సిఎస్ఆర్, టిఆర్ 27 నిధుల ద్వారా మంజూరైన పనులను విడివిడిగా సమీక్షించి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా తూడు తొలగింపు, షట్టర్లు మరమ్మత్తు పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. అత్యవసరమైన పనుల పట్ల మరింత శ్రద్ధ వహించి డెల్టా రైతాంగ సంక్షేమం అభ్యున్నతికి పాటు పడాలన్నారు. గ్రాంట్ల వారీగా పూర్తిచేసిన పనుల నివేదికలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జలవనరులశాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, జిల్లా డ్రైనేజీ విభాగం కార్యనిర్వహక ఇంజనీర్ ఎం.వి.వి. కిషోర్, వివిధ డివిజన్ల డివిజనల్ ఇంజనీర్లు, సహాయం ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో...
# జాతీయ జెండాకు అవమానం

**–జాతీయ జెండాను తలకిందులుగా పట్టుకుని ఒకరు, సిగరెట్ తాగుతూ మరొకరు**

**– అలసత్వమా... అవగాహన లేకనా..?**



**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో మంగళవారం నిర్వహించిన టిడిపి మినీ మహానాడు ర్యాలీలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. జాతీయ జెండాను తలకిందులుగా పట్టుకుని ఒకరు, జాతీయ జెండా చెంతనే సిగరెట్ తాగుతూ మరొకరు కనిపించారు. ఈ దృశ్యాలు చూసినవారు ఇది అలసత్వమా...?లేక అవగాహన లేక ఇలా ప్రవర్తించారా...? అంటూ ప్రశ్నిస్తున్నారు. అవగాహన లేనప్పుడు ఉపయోగించకపోయినా పర్వాలేదు కానీ, ఇలా అవమానించొద్దంటూ ప్రజాస్వామ్యవాదులు హితవు పలుకుతున్నారు. మన జాతీయ జెండాపై కనీస అవగాహన లేని మరియు జాతీయ జెండా పట్ల అలసత్వం ప్రదర్శించే వ్యక్తుల వల్ల ఎంతో ఘన చరిత్ర కలిగిన టిడిపి లాంటి పార్టీకి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, అలసత్వం ప్రదర్శించే మరియు అవగాహన లేని వ్యక్తులకు ఇలాంటి వ్యక్తులకు జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# తీపర్రు ఆలయాలు, ధర్మసత్రం భూముల కౌలు బహిరంగ వేలం



**పెరవలి,మేజర్‌న్యూస్ :** తీపర్రు గ్రామంలో మే 20వ తేదీ మంగళవారం రెండు ఆలయాలు మరియు ఒక ధర్మసత్రం భూముల కౌలు బహిరంగ వేలం నిర్వహించబడింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన 13 ఎకరాలు 23 సెంట్ల వ్యవసాయ భూమిని 7 ప్రతులుగా వేలంవేయగా, మొత్తం రూ.7,05,000 లు ఆదాయం లభించింది. ఇది గతంలో రూ. 5,69,300లుకాగా,ఈసారి రూ.1,35,700 లు ఆదాయం పెరిగింది.ఇక శ్రీమతి ఈదుృగంటి రత్తమ్మ ధర్మసత్రానికి చెందిన 88 సెంట్ల భూమి వేలం ద్వారా రూ.31,000 లు వచ్చాయి, గతంలో ఇది రూ. 29,000 లు మాత్రమే. అదేవిధంగా, శ్రీ రాజరాజ నరేంద్ర స్వామి ఆలయానికి చెందిన 11 ఎకరాలు 12 సెంట్ల భూమికి ఈసారి రూ.3,28,000లు పలికింది,ఇది గత ఏడాదిలో రూ.3,22,000లు మాత్రమే.ఈవేలం పాటను దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈవో ఎం.వి. రామయ్య నిర్వహించగా,జూనియర్ అసిస్టెంట్ వై.ఎం. బాలాజీ సహకరించారు.ఈకార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కంటిపూడి సూర్య నారాయణ, సింహాద్రి సత్యనారాయణ, మొగలపు సీతారాం, భోగవెల్లి చంటిబాబు, బలుసు రంగారావు,నందమూరినారాయణరావు,తదితరులతో పాటు కాపవరం, ఉసులుమర్రు,తాడిపర్రు, కాకరపర్రు, వెలగదుర్రు, తీపర్రుకు చెందిన రైతులు ఈ వేలం పాటలో పాల్గొన్నారు.

# నాయుడుకు పదోన్నతి..



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** ధవళేశ్వరం సచివాలయం 1లో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రాయవరపు నాయుడుకు బొమ్మూరు పంచాయతీ సెక్రటరీ గ్రేడ్5గా ప్రమోషన్ వచ్చింది.దాంతో నాయుడుని రాజమండ్రి రూరల్ బొమ్మూరు సచివాలయంనకు మంగళవారం బదిలీచేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.ధవళేశ్వరం నుంచి రిలీవ్ అవుతానని ,అయినా మరో రెండురోజులు గ్రామంలో పనిచేస్తానని నాయుడు తెలిపారు. సచివాలయం గ్రేడ్ 1 కార్యదర్శి వెంకట్రావు గారు తనకు ఎంతగానో ప్రోత్సాహం అందించారనిఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఎంతో నిబద్ధతతో పనిచేసి అలుపెరుగని సేవలు గ్రామస్థులకు అందించిన నాయుడుని పలువురు గ్రామ పెద్దలు అభినందించారు.

# వర్షాలు కారణంగా బ్రిడ్జిలకు గడ్డర్లు లేపే ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా

**– యధావిధిగా సామర్లకోట నుంచి కాకినాడ కెనాల్ రోడ్డు ప్రయాణాలు సాగించవచ్చు – జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు నిర్మిస్తున్న భారత్ మాల జాతీయ రహదారి నిర్మాణపనుల్లో భాగంగా బ్రిడ్జిలకు గడ్డర్లు లేపేందుకు ఈ నెల 21 నుంచి 24 వరకు సామర్లకోట నుంచి కాకినాడ కలెక్టరేట్ వైపుకు వచ్చే కెనాల్ రోడ్డు ట్రాఫిక్ మళ్లింపు వర్షాల కారణంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోట నుంచి కాకినాడ వచ్చే రోడ్డు ముత్యాలమ్మ గుడి దగ్గర ఓవర్ బ్రిడ్జి గడ్డర్ లాంచ్ పనులు 4 రోజులు ట్రాఫిక్ నిలుపుదల చేయడానికి నిర్ణయం చేయగా వర్షాలు కురుస్తున్న కారణంగా గడ్డర్లు లేపే సమయంలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ గడ్డర్లు లేపే ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సామర్లకోట నుంచి కాకినాడకు వచ్చే కెనాల్ రోడ్డులో వాహనాల రాకపోకలు యధావిధిగా సాగుతాయన్నారు. ఈ మార్పును ప్రయాణికులు, వాహనదారులు గమనించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి పెగ ఉప సర్పంచ్





**చింతూరు,మేజర్‌న్యూస్:** చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి నాయకత్వంలో పెగ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కరక వెంకటేష్ మంగళవారం రంప చోడవరంలో జరిగిన మిని మహానాడులో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ సమక్షంలో తెలుగుదేశం కుటుంబంలోకి పసుపు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వరావు, ఎస్.ఏ.ఆసిఫ్, నర్సింహారావు చౌదరి, సురేష్ కుమార్ చౌదరి, తునిక సత్యం, కుంజ రఘు, సరియం చిట్టిబాబు, శీలం తమ్మయ్య, శ్యామల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరంలో మెగా జాబ్ మేళా



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజక వర్గం, పరిధిలోని ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజ నీరింగ్ కళాశాల నందు ఈనెల 24వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రచార గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళాలో 11 ప్రముఖ కంపెనీలకు చెందిన మానవ వనరుల అధి కారులు పాల్గొని సుమారు 560 పైగా ఖాళీలను భర్తీ చేయ నున్నారన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు ఈజాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలలో స్థిరపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పదో తరగతి నుండి డిగ్రీ పీజీ వరకు చదివిన యువ తీయువకులకు ఇదొక గొప్ప వరమని తెలిపారు నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల న్నారు. యువతకు భరోసాగా పలు జాబు మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మెగా జాబ్ మేళా సంబంధించిన మరిన్ని సందేహాల నివృత్తి కొరకు 8247645389 నెంబర్లును సంప్రదించా ల్సిందిగా జిల్లా నైపుణ్య భివృద్ధి అధికారి డి.హరిశేషు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ రమేష్, జిల్లా ప్లేస్మెంట్స్ అధికారి కె.రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాల్సిందే



**- కేంద్ర కార్మిక సంఘాలు**

**- 26వేలు వేతనం లేనిదే రోజు గడవని పరిస్థితిలో ధరలు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడులు రద్దుచేయాలని, ఏరంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం రూ.26,000 చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడులు పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు, మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజులో బానిసబ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. కావున కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకుపిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కార్మికులకు లభించిన హక్కులను సైతం రద్దు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకారమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకట్రావు, ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి భారతి, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రకాశరావు, పెంక్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు,వివోఏ జిల్లా ఉపాధ్యక్షురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతం ఉద్యోగ నియామక చట్టాన్ని రాష్ట ప్రభుత్వం ప్రకటించాలి

**- ఏజెన్సీ ఆదివాసీలకు న్యాయం చేయాలి**

**- ఆదివాసీ జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్**



**చింతూరు, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతరామరాజు జిల్లా చింతూరులో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆరవరోజు దీక్షలు ఎర్రంపేట పేసా కమిటీ ఉపాధ్యక్షులు కారం సాయి బాబు ప్రారంభం చేసి మాట్లాడుతూ జిఓ-3 రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరుద్దరణ చేయాలి అయన అన్నారు. ఈ దీక్షలను ఉద్దేశించి జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా ఆదివాసులను మోసం చేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా ఆయన ఆదివాసీ మేలుకో నీ హక్కులను కాపాడుకో అనే నినాదంతో పాటు దీక్షల నుండి ఆదివాసి యువతరం ముందుకెళ్లాలని అయన పిలుపునిచ్చారు. దీక్షలకు ఆదివాసి సమాజం ఆదివాసి ఉద్యోగులు ఆదివాసి యువతరం నిరుద్యోగులు మహిళలు ప్రతి ఒక్కరి మద్దతు తెలియజేయాలని లేకుంటే ఆదివాసి సమాజం మనుగడే ఉండదని, జాతి సౌలభ్యం కోసం పోరాడే జేఏసీ లాంటి పోరాట సమితికి ప్రతి ఒక్కరి మద్దతు ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ ఎమ్మెల్యే లతో ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ఏర్పాటు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలి అని అన్నారు. అలాగే ఏజెన్సీ ఉద్యోగ నియమకం చట్టంను చెయ్యాలి అని, జేఏసీ నాయకులు పూర్తి ఆదేశాలు వచ్చే వరకు ఈ దీక్ష విరమించబోమని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో కూర మహేంద్ర, పాయం అది, మడివి దేశమ్మ, మడివి మీనాక్షి, మడివి, సాయి బొడ్డు బలరాం, కంగాల ప్రవీణ్, జల్లి బిక్షం, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రంగా తుని నియోజకవర్గ మినీమహానాడు



**- ఎడతెగని వర్షంలో కూడ అధిక సంఖ్యిలో తెలుగు మహిళలు, తెలుగు తమ్ముళ్లు**

తుని, మేజర్ న్యూస్ : జన సంద్రంగా తుని నియోజకవర్గ మినీమహానాడు మారింది. ఎడతెగని వర్షంలో కూడ అధిక సంఖ్యలో తెలుగు మహిళలు, తెలుగు తమ్ముళ్లు విచ్చేసారు. స్థానిక సాయి వేదిక ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే యనమల దివ్య అద్యక్షతన తుని నియోజకవర్గ స్థాయి మహానాడు అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జిల్లా టీడీపీ అద్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,బుద్దా నాగజగదీశ్వర్రావు,తోట నవీన్ హాజరైయ్యారు. తొలుత ఎమ్మెల్యే యనమల దివ్య జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం అతిథులతో కలిసి పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అసంఖ్యాకంగా తరలి వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి యనమల, జ్యోతుల, రాజప్ప, చిక్కాల రామచంద్రరావు తదితరులు ప్రసంగించారు. ప్రగతికి బాటలు పరుస్తున్న ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సారధ్యంలో జరిగిన మహానాడులో సూపర్ తీర్మానాలు ఆమోదించారు. తాండవా ఆయకట్టు స్థిరీకరణపై పెంటకోట భాస్కర్, తుని వద్ద తాండవ రిటైనింగ్ వాల్ పై ఇనుగంటి సత్యనారాయణ, పంపా ప్రాజెక్టు పై చైర్మెన్ బైరవర్జుల రామచంద్రమూర్తి, పుష్కర ఎత్తిపోతల పథకంపై సుర్ల లోవరాజు, పోలవరం జలాలు తాండవాలోకి మళ్ళింపుపై చిటికెల శ్రీనివాసరావు, కొంకవారిపేట ప్రాంతంలో అండర్ పాస్ గురించి లంక సునీల్, కేఎస్‌జడ్ ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలపై చొక్కా అప్పారావు, కోన ప్రాంత సమస్యల పరిష్కారంపై కాలిబోయున చంద్రరావు, తుని పట్టణంలో అండర్ డ్రైన్ నిర్మాణంపై కుసుమంచి శోభారాణి, సాగరమాలపై అంగుళూరి సుధాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాలను మహానాడు ఆమోదించింది. కార్యక్రమానికి విశేష సంఖ్యలో మహిళలు విచ్చేసారు. యనమల దివ్యపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

## ఎపి ఫుట్‌బాల్ అసోసియేషన్ కోచ్‌ల కమిటీ సభ్యులుగా జె.శ్రీనివాస్ రెడ్డి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ కోచ్‌ల కమిటీలో సభ్యులుగా ఎంపికైన కాకినాడ సీనియర్ ఫుట్ బాల్ క్రీడాకారులు మరియు ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ బి లైసెన్స్ కోచ్ జె.శ్రీనివాస్ రెడ్డికి కాకినాడ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు రాపేటి సంతోష్ కుమార్, కార్యదర్శి రావూరి రాజేష్, జిల్లా కోచ్ కోరుమిల్లి స్వామి శ్రీనివాస్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా వారుమాట్లాడుతూ అకుంటితదీక్షతో అంచెలంచెలు గా ఎదుగుతూ అనేక సవాళ్లను అధిగమించి ఎన్నో ఉత్తమ ఫలితాలను కైవసం చేసుకున్న కోచ్ శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, కోచ్‌శ్రీనివాస్‌రెడ్డి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్ బాల్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## విద్యార్ధులకు తెలుగు గ్రామర్‌పై శిక్షణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్ధ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్ధులకు వేసవి విజ్ఞాన తరగతులలోభాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. అలాగే తెలుగు గ్రామర్‌పై విద్యార్ధులకు శిక్షణ ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణ్ణం లక్ష్మీ నారాయణ, గ్రంధాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్ధులు, పాఠకులుఅరవింద్, రాజు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మూడవ కౌన్సిల్ సమావేశం

**- పోస్టర్ ఆవిష్కరించిన ఎపిజిఇఎ అధ్యక్షులు ఎన్.వి.వి.ప్రసాద్**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశం జూన్ 5వ తేదిన విజయవాడలో నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని, పెద్దాపురం ఎపిజిఇఎ అధ్యక్షులు ఎన్.వి.వి.ప్రసాద్, సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సంజయ్, లోవరాజు, స్రవంతి, సతీష్, అపర్ణ,వీరబాబు,పాల్గొని మంగళవారంస్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌లు పాల్గొననున్నారని వారు తెలిపారు.